# రైతు ఉద్యమాలకు సన్నద్ధం కావాలి



-రుణమాఫీ నూరుశాతం అమలు చేయాలి
ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు

2లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 22 | జనవరి | 2025
పేజీలు 8

# పదవి విరమణలే.. నియామకాలు నిల్..!

-బస్ చక్రం ఇక ప్రైవేటుకు సంకేతమా...?
-ప్రైవేటీకరణ దిశగా ఆర్టిసి
-బస్‌డిపోలను లీజుకు ఇచ్చే యత్నంలో రాష్ట్ర ప్రభుత్వం





ప్రజాపక్షం/ఖమ్మం : ఆర్టిసి భవితవ్యం ప్రశ్నార్థకమవుతుంది. ఇప్పటికే రిటైర్‌మెంట్లు తప్ప రిక్రూట్‌మెంట్లు లేని పరిస్థితిలో ఆర్టిసి సంస్థ ఉంది. రెండవ అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇప్పుడు సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుంది. గత ప్రభుత్వం ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామని ఇక కార్మికులంతా ప్రభుత్వ ఉద్యోగులేనని ప్రకటన చేసింది. ఆ తర్వాత ఆ విషయంలో అడుగు ముందుకు పడలేదు. అపాయింట్ మెంట్ డేట్‌ను నిర్ణయించ లేదు. ఆ తర్వాత రాష్ట్ర రాజకీయ

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్-ఒడిస్సా సరిహద్దుల్లో

# భారీ ఎన్‌కౌంటర్

**27 మంది మావోయిస్టులు మృతి.. 14 మృతదేహాలు స్వాధీనం**





ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌గఢ్ ఒడిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 27 మంది మావోయిస్టులు చనిపోయారు. ఇప్పటి వరకు 14 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు

మిగతా 2లో..

- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, మరి కొందరు
- సైనికుల విజయంగా అభివర్ణించిన అమిత్ షా
- కొయ్యూరు తరహా ఘటన

## పారదర్శకంగా

# అర్హుల ఎంపిక



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని ఆరవ డివిజన్‌లో,

మిగతా 2లో..

-పథకాల అమలు నిరంతర ప్రక్రియ
-అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
-సభల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# పదవి విరమణలే.. నియామకాలు నిల్..!

(మొదటిపేజీ తరువాయి)

పరిణామాల్లో వచ్చిన మార్పుల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆర్టిసి విలీనానికి కట్టుబడినట్లు తెలిపింది. కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ నాడు ఆ ఊసెత్తిన దాఖలాలు లేవు. పైగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆర్టిసికే నష్టం వాటిల్లుతుందన్న వాదన వినిపిస్తూ వచ్చింది. ఈ క్రమంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. ప్రస్తుతం సంస్థలో ఏడువేల మంది కార్మికులు పనిచేస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఎలక్ట్రికల్ బస్సులను కూడా ప్రవేశపెట్టింది. ఈ బస్సులే ఆర్టిసి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు సంబంధించి రాష్ట్రంలో కొన్ని డిపోలను లీజుకు ఇచ్చి క్రమేణ ఈ లీజు పద్దతిని రాష్ట్ర వ్యాప్తం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఒకప్పుడు పూర్తి బస్సులు ఆర్టిసి ఉండగా గడిచిన రెండు దశాబ్దాలుగా ఆర్టిసిలో అద్దె బస్సులను వినియోగిస్తున్నారు. రాను రాను ఆర్టిసి బస్సుల కంటే అద్దె బస్సులే ఎక్కువవుతున్నాయి. కేవలం కండక్టర్‌ను నియమిస్తే చాలు డ్రైవర్ల నియమాకం అవసరం లేకుండాపోయింది. గడిచిన దశాబ్ద కాలంలో కండక్టర్లకు మినహా డ్రైవర్ల రిక్రూట్‌మెంట్ జరగలేదంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు డిపోలను లీజుకు ఇచ్చి ఆయా డిపోలలో పనిచేస్తున్న కార్మికులను వేరే డిపోలకు బదిలీ చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నది. ఇలా ఒకదాని వెంట ఒకటి డిపోలను లీజుకు ఇచ్చుకుంటూ వెళితే ఇక ఆర్టిసి సంస్థ మనుగడే ఇబ్బందికర పరిస్థితిలో వెళ్లనుంది. ఆర్టిసి ప్రభుత్వంలో విలీనమయ్యే ఆశల నుంచి ఇప్పుడు అసలు మనుగడకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు బస్ చక్రం ప్రగతికి చిహ్నమనే నానుడి స్థానే బస్సు చక్రం ప్రైవేటీకరణకు సంకేతంగా మారే ప్రమాదం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు కారణంగా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది నియమాకం జరగడం లేదు. ఆర్టిసిలో శ్రమ దోపిడీ రోజు రోజుకు పెరుగుతున్నది. ఈ దశలో జెబిఎం ఆల్ట్రాటెక్ సంస్థలు ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేసి ఆర్టిసికి అద్దెకు తిప్పుతుంది. ఆర్టిసి డిపోలు, బస్టాండ్లలో చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు కిలో మీటరకు రూ. 40లు అద్దె చెల్లించేవిధంగా ఆర్టిసి ఒప్పందం చేసుకుందని కాని రూ. 25లకు మించి ఆదాయం రావడం లేదని పైగా ప్రభుత్వమే బస్సు తయారీకి సంబంధించి ప్రైవేటు సంస్థలకు భారీ రాయితీలు ఇస్తుందని తెలుస్తుంది. అలా కాకుండా ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టిసికి అప్పగించాలని ఆర్టిసి కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి పురోగమనానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీ మేరకు నూతన బస్సులను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కార్మికులు గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వం ఆర్టిసిలో యూనియన్లను రద్దు చేయడంతో కార్మికులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ నేతృత్వంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి ఆర్టిసి పరిరక్షణ కోసం వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్న సంగతి విధితమే. ఇప్పటికైనా లీజులను విరమించుకుని ఆర్టిసికి బస్సులను కొనుగోలు చేసి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**బస్సులను కొనుగోలు చేసి ఆర్టిసికి ఇవ్వాలి : ఈయు**



రాష్ట్ర ప్రభుత్వం బస్సులను కొనుగోలు చేసి ఆర్టిసికి ఇవ్వాలని ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు కోరారు. బస్సులను కొనుగోలు చేయకుండా డిపోలను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చే కార్యక్రమానికి స్వస్తి పలకాలన్నారు. ప్రస్తుతం మూడు డిపోలను లీజుకు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నారని దీనిని తక్షణం ఉపసంహరించుకోవాలని అప్పారావు డిమాండ్ చేశారు. ఇది ప్రైవేటీకరణకు సంకేతంగా మారుతుందని ఆయన తెలిపారు. ఆర్టిసిలో డిపోల లీజు యత్నాన్ని అడ్డుకుంటామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బస్సులను కొనుగోలు చేయడంతో పాటు సిబ్బంది నియమాకాలను చేపట్టాలని కోరారు.

# పారదర్శకంగా అర్హుల ఎంపిక



(మొదటిపేజీ తరువాయి)

ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన వార్డు, గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏమైనా ఉంటే చర్చ పెట్టుకోవాలన్నారు. ఇందరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్ అధికారుల ద్వారా తెలియజేశామన్నారు. నాలుగు నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్దిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామ సభల్లో పెడుతున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందన్నారు. జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేస్తామన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామసభల్లో లేదా ఎంపిడివో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో ఉన్న ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామన్నారు. గ్రామసభ, వార్డు సభల వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబితాలో పేర్లు సరి చూసుకోనుటకు జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం గ్రామసభల్లో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేకాధికారిణి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, ఏపిఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్-ఒడిస్సా సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ కాల్పుల్లో జవాన్‌కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. దీనిని సైనికుల విజయంగా కేంద్ర హోమ్ మంత్రి అమీత్‌షా అభివర్ణించి భద్రతా బలగాలపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశంలో మావోయిజం లేకుండా చేసేందుకు భద్రతా బలగాల ఉమ్మడి కృషి సత్ఫలితాలు ఇస్తున్నాయని, 2026 మార్చి ఆఖరి నాటికి దేశంలో నక్సలిజం అంతం చేస్తామని, ఇందుకు నిదర్శనం వరుస సంఘటనలే అన్నారు. 2025లో ఇప్పటి వరకు 40 మంది మావోయిస్టులు చనిపోగా, గత ఏడాది 219 మందిని చనిపోయినట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ఒడిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లోని గరియాబాంద్, నౌపాడ జిల్లా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు జయరామ్ అలియాస్ చలపతి, అలయాస్ ప్రతాప్‌రెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది. చలపతి తలపై ఛత్తీస్ఘడ్, ఒడిస్సా రాష్ట్ర ప్రభుత్వాల రూ.1 కోటి రివార్డు ఉంది. ఈయనది చిత్తూరు జిల్లా బంగారుపాలెం. 2011 మల్కనగిరి కలెక్టర్ వినిత్‌ను చలపతి కిడ్నాప్ చేశాడు. చలపతితో పాటు మరి కొంతమంది కీలకనేతలు ఉన్నట్లు భావిస్తున్నారు. గరియాబాంద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డిఆర్‌జి, కోబ్రా బలగాలతో పాటు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ సంయుక్తగా ఈ ఎన్కౌంటర్‌లో పాల్గొన్నారు. సోమవారం తెల్లవారుఝాము నుండి ప్రారంభమైన ఎదురుకాల్పులు మంగళవారం మధ్యాహ్నం వరకు సమారు 30 గం.లపాటు సాగాయి. మొదటిరోజు రాత్రి ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందినట్లు గుర్తించిన భద్రతా బలగాలు మరుసటి రోజు 12 మంది మృతదేహాలను గుర్తించి స్వాదీనం చేసుకున్నాయి. దీంతో మృతుల సంఖ్య 14కు చేరినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఇంతే కాకుండా సిద్ధిపేట జిల్లా కొహెడకు చెందిన కట్టం రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్, నల్గొండ జిల్లా చుండూరు మండలం పల్లెంల గ్రామానికి చెందిన మరో మావోయిస్టు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో సెల్ఫ్ లోడింగ్ రైఫల్స్‌తో పాటు, అధునాతన తుపాకులు మందుగుండు సామాగ్రి, ఐడిఇ బాంబులు స్వాదీనం చేసుకున్నారు. చనిపోయిన వారిని గుర్తించేందు ఏర్పాట్లు చేస్తున్నట్లు గరియాబాంద్ జిల్లా ఎస్పి నిఖిల్ రహేజా తెలిపారు.

**కొయ్యూరు తరహానేనా ...**

1999లో కరీంనగర్ జిల్లా కొయ్యూరులో జరిగిన ఎన్‌కౌంటర్‌తో ప్రస్తుత ఘటనకు విప్లవోధ్యమ విశ్లేషకులు ముడిపెడుతున్నారు. అప్పటి డిసెంబర్ 2న జరిగిన ఎదురు కాల్పుల్లో పీపుల్స్ వార్ కేంద్రకమిటీకి చెందిన ఇద్దరు సభ్యులను, మరో నాయకుడు చనిపోయారు. ఆ నాటి ఘటనలో సెంట్రల్ ప్రొవిజనల్ కమిటీ సభ్యుడు నల్లా ఆదిరెడ్డి అలియాస్ శ్యాం, కేంద్ర కమిటీ సభ్యుడు, ఆనాటి రాష్ట్ర కార్యదర్శి ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి అలియాస్ మహేష్, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి శీలం నరేష్ అలియాస్ మురళీ మృతి చెందారు. కేంద్ర కమిటి స్థాయి నాయకులను కోల్పోయిన ఘటనల్లో కొయ్యూరు తర్వాత గరియాబాంద్ ఎన్‌కౌంటర్ ఉదంతం కావచ్చని భావిస్తున్నారు.

# రైతు ఉద్యమాలకు సన్నద్ధం కావాలి



**ప్రజాపక్షం/చింతకాని :** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమాలకు రైతులు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్రరైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి చింతకాని మండలం కొదుమూరు ఏఐకేఎస్ గ్రామశాఖ సమావేశం జరిగింది.తొలుత సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు పతాకావిష్కరణ చేశారు. ఈ సమావేశంలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయరంగం కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్నారన్నారు.దేశవ్యాప్తంగా 75శాతం వ్యవసాయరంగం ఉన్నప్పటికీ బడ్జెట్లో 50శాతం నిధులు కేటాయించడమే రైతులను విస్మరించడమేనన్నారు.దేశ సరిహద్దులో రైతు నాయకులు జగ్‌జిత్‌సింగ్ డల్లేవాల్ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నా కనీసం కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు వెంటనే అమలుచేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డియాండ్ చేశారు.రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి ఎటువంటి షరతులు లేకుండా చేయాలని, ప్రభుత్వం చెబుతున్న నూరుశాతం రుణమాఫీ జరగలేదన్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఆశలు పెట్టుకున్నారన్నారని దానిని అమలు చేయాల్సిన భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. చనిపోయినవారికి ,పట్టాదారు పాసుపుస్తకంలేని వారికి సాంకేతిక ఇబ్బందులు ఉన్నవారికి రుణమాఫీ అమలు కాలేదన్నారు.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి క్రింద ఇచ్చే సహాయం ఖరీఫ్ పూర్తయి రబీ ప్రారంభమైనా నేటికి రైతుభరోసా అందించలేదన్నారు.ప్రభుత్వం తక్షణం ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రెండు సీజన్లకు సంభంధించి రైతుభరోసా ఎకరానికి రూ.12000/అందిచాలన్నారు.రైతాంగ సమస్యల కోసం నూతన ఉద్యమాలను రూపొందిస్తామన్నారు.సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, రైతు సంఘం బలంగా ఉంటే రైతు ఉద్యమం మరింత బలపడుతుందన్నారు. అనంతరం ఏఐకేఎస్ గ్రామశాఖ నూతన అధ్యక్షుడుగా నక్కనబోయిన కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సారిక వెంకటేశ్వర్లు తో పాటు మరో 12 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా కోశాధికారి కూచిపుడి రవి, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత కృష్ణ, మాజా ఎంపీటిసీ నారపోగు హేమ నాగార్జున నాయకులు సింగారపు సత్యనారాయణ పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :**



పోషకాహారం, పరిసరాలు పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అశ్వారావుపేట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రామదాసు తెలిపారు. వందరోజుల టిబిని క్షయ్ శివర్ ప్రోగ్రాంలో భాగంగా దమ్మపేట టియు ఆధ్వర్యంలో అశ్వారావుపేట సబ్ సెంటర్ 2 పరిధిలోని టిబిపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ టిబి లక్షణాలు ఉంటే వెంటనే ముందులు వాడాలని, అందుకు ప్రభుత్వ వైద్యశాలలో మందులు అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి.స్రవంతి, వైద్య సిబ్బంది బేబి, దుర్గ, ప్రసాద్, రిజ్వాన్, సుజాత పాల్గొన్నారు.

# భూక్య వాలికి నివాళి

**ప్రజాపక్షం/అశ్వాపురం:**అశ్వాపురం గ్రామ పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ భూక్యా చందూలాల్ మాతృమూర్తి భూక్యా వాలి అనారోగ్యంత మరణించారని విషయం తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి నివాళులర్పించి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ, బిఆర్‌ఎస్ పార్టీ, సిపిఐ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా మాజీ ఉపసర్పంచ్ చందూలాల్ కుటుంబానికి వారి ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. ఈకార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఏదులాపురం ఎఐకెఎస్ గ్రామ మహాసభ




- రైతుల పట్ల నరేంద్రమోడీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు : దండి సురేష్
- 21మందితో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) గ్రామ మహాసభ సోమవారం రాత్రి అట్టహాసంగా జరిగింది. తొలుత అక్కడ డిబిఆర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఏఐకేఎస్ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. మిడకంటి పెద వెంకట్‌రెడ్డి, వెన్నం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ మాట్లాడారు...ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులకు ఆదెరువు కరువై ఆహార ఉత్పత్తులు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలిచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి ఏఐకేఎస్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏదులాపురం గ్రామ ఏఐకేఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, రామిడి రమేష్, అధ్యక్షునిగా మామిడి సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా బొడ్డు ఉపేందర్, సహాయ కార్యదర్శిగా ఘనపరపు వీరన్న, కార్యదర్శిగా వెన్నం భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎర్ర ప్రభాకర్, వేర్పుల రాములు, కోట శ్రీనివాస్‌రెడ్డి, సహాయకార్యదర్శులుగా బుద్ది రాధాకృష్ణ, బుద్ది వెన్న, ఉపాధ్యక్షులుగా వెంపటి సురేందర్, సహాయకార్యదర్శిగా పొన్నెకంటి అఖిల్, సభ్యులుగా మామిండ్ల నిరంజన్‌రెడ్డి, నారపోటి రామారావు, గంధం రవి, మామిండ్ల నరేందర్, ఒరుగంటి రామారావు, దస్తగిరి, తేలూరి వెంకన్న, శ్రీనివాస్ నియామితులయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం రాష్ట్రకార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రాంకోటి, పాలేరునియోజకవర్గ రైతు సంఘం నాయకులు ఎడ్లపల్లి శంకరయ్య, ఏదులాపురం,వరంగల్‌క్రాస్‌రోడ్ శాఖ కార్యదర్శులు వెంపటి సురేందర్, రామిడి రమేష యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఘనపరపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో మల్లారెడ్డి మాటామంతి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌తో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి మంగళవారం మాటమంతి జరిపారు. గోళ్లపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరైన కలెక్టర్‌కు పలు సమస్యలపై విన్నవించారు. అర్హత ఉన్నప్పటికీ లిస్టులో చాలామంది పేర్లు రాకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. కావున పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన అందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అర్హులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇది కేవలం ప్రాథమికి విచారణ జాబిత మాత్రమేనన్నారు. ప్రభుత్వం అందించనున్న పథకాల అర్హులు సెలక్షన నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజావత్ పంతుల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్‌రెడ్డి, శాబాద్ మాధవరెడ్డి, సింగిరెడ్డి నర్సిరెడ్డి, సింగిరెడ్డి బోస్‌రెడ్డి, గుండు శ్రీను, మందడి వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, రుద్ర ఉపేందర్,బొందల నాగార్జున పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అధ్యాపకుడికి సన్మానం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లుపంచాయతీపరిధిలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రిసర్చ్ సివిల్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుడు గుమ్మడి చిరంజీవిని ఫ్యాకల్టీ మంగళవారం ఘనంగా సన్మానించారు. వరంగల్‌లో సివిల్ విభాగంలో ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ అగ్గరేగాట్ గ్రాడేషన్ ఆన్ పెర్మిబిలిటీ, క్లోగ్గింగ్ అండ్ పెర్ఫార్మన్స్ ఆఫ్ పోరస్ అస్ఫాల్ట్ మిక్స్‌చర్స్ అనే అంశంపై డాక్టరేట్‌ను పొందిన నేపథ్యంలో శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాయిగీతిక, ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# తీర్థాల గ్రామ సభలో కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం



- పథకాల జాబితను అధికారులు ఏకపక్షంగా చేశారని వాగ్వాదం
- విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ, అధికారులపై దౌర్జన్యం

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా గ్రామ కాంగ్రెస్ నేతల అత్యుత్సాహంతో గందరగోళంగా నడిచింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం పథకాలపై క్షేత్రస్థాయి సర్వే చేసి గుర్తించిన జాబితాపై రగడ చేశారు. అధికారులు పథకాల జాబితను ఏకపక్షంగా చేశారని, సభను నడపకుండా పెద్ద ఎత్తున్న ఆందోళన చేశారు. అది కూడా ఆర్డీఓ నరసింహారావు, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ అధికారుల ఎదుటే అడ్డగోలుగా వ్యవహరించారు. అధికారులు తమ అర్హుల జాబితాను ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగానే లిస్టులో పేర్లు పొందుపరిచామని, అనర్హులు ఉంటే చెప్పండి విచారణ జరిపిస్తామని చెప్పినప్పటికి వినలేదు. అంతేకాకుండా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఓట్లు మీ అధికారులు వేపించారా? వేపించింది మేము మా ఇష్టాను సారంగా జరగాలంటూ హుకుం జారీ చేశారు. ఈ నేపథ్యంలో వివాదాన్ని ఆపేందుకు అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వారి ఆపే ప్రయత్నం చేశారు. దీనితో కోపోద్రిక్తుడైన కాంగ్రెస్ నాయకుడు బోడ వెంకన్న ఎస్ఐపైనే దౌర్జన్యానికి దిగాడు. నువ్వేరు నన్ను కూర్చోమని చెప్పడానికి, ముందు నువ్వు వెళ్లి కుర్చో అంటునే నీ బాగోతం మొత్తం నాకు తెలుసు అంటూ సంబోధించారు. ఈ ఘటనతో కాంగ్రెస్ నేతలు అధికార దర్పాన్ని పదర్శించడంలో ఎంతలా? వెంపర్లాడుతున్నారనేది స్పష్టమైందని చెప్పాలి. విధులు నిర్వహిస్తున్న అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా వాడిన బాష తీవ్ర చర్చనీయాంశం అయ్యిందనే చెప్పాలి.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యం



ప్రజాపక్షం/ మధిర : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. మంగళవారం మధిర మున్సిపాల్టీలోని 13వ డివిజన్‌లో జరిగిన గ్రామసభ ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల జాతర జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసి రేషన్‌కార్డులు, ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలను పట్టించుకోకుండా రాజరికపు పాలన చేసి ప్రజల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జహంగీర్, డివిజన్ కమిటీ అధ్యక్షులు రబ్బాని, నాయకులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, బండారి నర్సింహారావు, మాగం ప్రసాద్, బహటం శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

కొణిజర్ల మాజీ జెడ్పీటీసీ యర్రా బాబు



ప్రజాపక్షం/కొణిజర్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పేదల సంక్షేమ పథకాలు చాలా అభినందించదగిన కార్యక్రమం అని అయితే గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కొణిజర్ల మాజీ ఎంపిపి, మాజీ జెడ్పీటీసీ యర్రా బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలపరిధిలోని చిన్నగోపతిలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన లబ్దిదారులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, వృద్దాప్య , వితంతు పెన్షన్లు కోసం ఎదురుచూస్తున్న వారందరికి సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వంలో అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను పనిదినాలతో ముడిపెట్టకుండా జాబ్‌కార్డు ఉన్న వారందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు రైతుబంధుకోసం సంవత్సరకాలంగా ఎదురు చూస్తున్నారని ఈసంవత్సరం రెండో వ్యవసాయ సీజన్‌కూడా అయిపోతుందని రైతులు అప్పులుచేసి పెట్టుబడులు పెడుతున్నారని వెంటనే రైతుభరోసా అందించాలని తెలిపారు. అకార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, చిన్నగోపతి మాజీ ఉపసర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు కొణపర్తి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/మధిర రూరల్ : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రాళ్లబండి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించటం జరిగింది. తహశీల్దార్, ఎంపిఓ శాస్త్రి, మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు,రైతు భరోసా, ఆత్మీయ భరోసా ప్రాథమిక అర్హుల జాబితా ప్రకటన, అర్హులైన దరఖాస్తు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, అర్హులందరూ సంబంధిత పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్నాటి రామారావు, వేల్పుల చెంచయ్య, కొత్తపల్లి నర్సింహారావు, విజయలక్ష్మి, మని, గ్రామ సెక్రటరీ సతీష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు శంకర్రావు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# కొత్తకాచారం పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించండి

- వైరా ఎమ్మెల్యేకి గ్రామస్తుల వినతి

ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిధిలోని కొత్తకాచారం గ్రామపంచాయతీకి సంబంధించిన పంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లడం వలన మరో కార్యదర్శిని గ్రామపంచాయతీకి ఏర్పాటు చేయకుండా ఇన్‌చార్జ్ కార్యదర్శితో విధులు నిర్వహిస్తుండటంతో కొత్త కాచారం, పాతకాచారం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని ఏర్పాటు చేయాలని కోరుతు వైరా శాసన సభ్యులు మాళోత్ రాందాస్‌నాయక్ కు గ్రామప్రజలు వినతిపత్రం అంజేశారు. సమస్యను పరిష్కంచేందుకు గాను ఎమ్మెల్యే జిల్లా పంచాయతీకి అధికారికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కనగంటి రావు, రాజ్‌కుమార్, కె నరేంద్రకుమార్, బి సత్యం, సిహెచ్ నర్సయ్య, కె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలందరికీ ఇవ్వాలి




**-ఉపాధి హామీ పథకానికి దీనికి సంబంధం లేకుండా ఇవ్వాలి**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీతో ముడిపెట్టి భూమిలేని పేదలకు సైతం మొండి చేయి చూపుతున్నారని, భూమిలేని పేద కూలీలందరికీ ఈ పథకాన్ని అమలు చేసి 12,000 ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండు ఆదినారాయణ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో వికలాంగులను సైతం విస్మరించారని రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారులు కింద స్థాయి నాయకులు అపహాస్యం చేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, అదే విధంగా ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మంగళవారం సత్తుపల్లి పట్టణంలో ఒకటో వార్డులో జరిగిన గ్రామసభలో వినతి పత్రం ఇచ్చారు. దాంతోపాటు సత్తుపల్లి పట్టణంలో వ్యవసాయ కూలీలకు ఈ పథకం లేకుండా చేశారని వ్యవసాయ కూలీలకు సత్తుపల్లి పట్టణంలో కూడా ఇందిరమ్మ భరోసా పథకం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి రామకృష్ణ, మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి, షేక్ లాల్ మహమ్మద్, అజయ్ కుమార్, శ్రీను, అంజమ్మ, సరోజిని, దేవి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు విశేష స్పందన

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలంలో మొదటి రోజు గ్రామసభలలో ఒకటి రెండు చోట్ల గందర గోళం నెలకొంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకై మంగళవారం నుండి మూడు రోజులు పాటు గ్రామ సభలు జరగనున్నాయి. మొదటి రోజు ప్రజల నుండి దరఖాస్తులు పోటెత్తాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలకు సర్వే, ఆన్ లైన్ ద్వారా అందిన దరఖాస్తులు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన అభ్యర్థుల జాబితా, జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పెనుబల్లి మండలంలో మొదటిరోజు ఉదయం అడవిమల్లెల, గణేష్ పాడు, గంగదేవిపాడు, గౌరారం, కారాయిగూడెం గ్రామాల్లో మధ్యాహ్నం భవనపాలెం, చింతగూడెం, చౌడారం, ఎడ్ల బంజర, కందిమల్ల వారి బంజర్, తుమ్మలపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఆయా పంచాయతీ కార్యాలయాల్లో, రైతు వేదికల వద్ద గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి నివేదికలను పొందుపరిచారు. నాలుగు పథకాలలో అర్హులైన అభ్యర్థుల పేర్లు నమోదు కాలేదని, అనర్హుల పేర్లు జాబితాలో దర్శనం ఇస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్వేను సక్రమంగా నిర్వహించలేదని సర్వేలలో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మొదటిరోజు గౌరారం, అడవి మల్లెల గ్రామ సభలో లబ్ధిదారులు అభ్యంతరాల నడుమ మొదటి రోజు గ్రామ సభలు ముగిసాయి. మండలంలో తొలి రోజు ఇందిరమ్మ ఇళ్ళకోసం 625, రేషన్ కార్డుల కొరకు 1008, రైతుభరోసా 68, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 1156 దరఖాస్తు లు అందాయని మండలంలో తొలిరోజు 11 గ్రామపంచాయితీ లో జరిగిన గ్రామసభలో మొత్తం 2858 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించారు.

# గందరగోళంగా గ్రామసభలు



**-దరఖాస్తులతో బారులు తీరిన ప్రజలు**

**-లబ్ధిదారుల ఎంపికల్లో అవకతవకలు**

**-సాఫ్ట్ వేర్, ప్రభుత్వ ఉద్యోగులకు తెల్లరేషన్ కార్డులు**

**-ఆంధ్రాలో పెన్షన్ తీసుకుంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు**

**-గ్రామాల్లో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు**

**-ఆందోళనకారులకు డాక్టర్ మట్టా భరోసా**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 04 పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం ప్రారంభమైన గ్రామసభలు గందరగోళంగా జరిగాయి. పట్టణంలోని 1,2,3,4,5,15,16,17 వార్డులలో, మండలంలోని యాతాలకుంట, చెరుకుపల్లి, గంగారం, రామానగరం, రామగోవిందాపురం, బేతుపల్లి, నారాయణపురం, తాళ్ళమడ, బుగ్గపాడు, రేగళ్ళపాడు, కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, తుంబూరు, కిష్టాపురం, సదాశివునిపాలెం, సిద్ధారం, గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల గ్రామాలలో గ్రామ సభలు జరిగాయి. గ్రామసభలలో అధికారులు లబ్ధిదారుల పేర్లను ప్రకటించిన సమయంలో పెద్ద ఎత్తున ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపిక ఇష్టారాజ్యంగా జరిగిందంటూ మండిపడ్డారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగికి, ప్రభుత్వ ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రావడంతో విస్మయం వ్యక్తం చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తనకు తెల్ల రేషన్ కార్డు వద్దని లిఖితపూర్వకంగా అధికారులకు రాసి ఇవ్వడం కొస మెరుపు. అదేవిధంగా ఆంధ్రలో పెన్షన్ తీసుకుంటున్న వారికి, బ్రతుకు తెరువు కోసం తెలంగాణ రాష్ట్రం వచ్చి ముగ్గు వ్యాపారం చేస్తున్న కొందరికి రేషన్ కార్డు జాబితాలో, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు రావటం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా కనిపించింది. ఈ సందర్భంగా ప్రజలు అధికారులను గ్రామ సభలో నిలదీశారు. నిజమైన లబ్ధిదారుల పేర్లు కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు, ఆంధ్రాలో లబ్దీదారులుగా ఉంటున్న వారిని ఏ విధంగా లబ్ధిదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. గ్రామసభల విషయం కూడా చివరి వరకు తెలియనివ్వకుండా అధికారులు గోడ మీద పిల్లులా వ్యవహరించారని మండిపడ్డారు.

**ఆందోళనకారులకు డా. మట్టా భరోసా...**

గందరగోళంగా జరుగుతున్న గ్రామ సభలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై ప్రజలను శాంతింప చేశారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం జరుగుతుందని, నిజమైన లబ్ధిదారులను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం చేకూరేలా చూస్తానని, ప్రజలెవ్వరూ అధైర్య పడవద్దని మట్టా దయానంద్ హామీ ఇవ్వటంతో ప్రజలు శాంతించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : సీపీ సునిల్‌దత్



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఇవి నిరంతర ప్రక్రియ అని ఖమ్మం సీపీ సునిల్‌దత్ పేర్కొన్నారు. చింతకాని మండలం నాగులవంచలో జరిగిన గ్రామసభకు హాజరై ప్రజలతో మాట్లాడారు.గ్రామస్తులు రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందడంలేని తమ సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు.అర్హులందరికి తప్పక పథకాలు అందుతాయని జాబితాలో లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచింతచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి విజయరాజు,ఏవో మానస,ఎస్సై నాగుల్ మీరా,పంచాయతీ కార్యదర్శి చిరంజీవి,ఏఈవో కళ్యాణి, స్థానికులు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు పరిశీలించిన సిపి



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ప్రభుత్వ పథకా లకు లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం నుంచి ప్రారంభమైన గ్రామసభల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వీటిని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ పర్యవేక్షించారు. ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాల్లోని మంచుకొండ, నాగులవంచ, మద్దులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలను ఆయన పరిశీలించి అక్కడి సెక్టార్, స్టేషన్ హౌస్ అధికారులతో పోలీసు బందోబస్తు, సభల తీరుతెన్నాలను అడిగి తెలుసుకున్నారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే హాజరుకావాలని ఆదేశించారు.

# రసాభాసగా గ్రామసభలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :**మండల పరిదిలోని అన్నవరం, చిన్నగోపతి, చిన్నమునగాల, గద్దలగూడెం, మెకాలకుంట, రాజ్యాతండా, రామనర్సయ్యనగర్, తీగలబంజర గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలో రైతురుణమాఫి, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాపై అధికారులను ప్రజలు నిలదీశారు. రేషన్ కార్డులు అందరికి రావడంలేదని వారు ఆరోపించారు. తీగలబంజరలో ఇంటింటి సర్వే నిర్వహించకుండా సర్వేచేశారని ప్రజలు ఆరోపించారు. రేషన్ కార్డులు గ్రామంలో నివసించని వారి పేర్లు వచ్చాయని, గ్రామంలో నివసించే వారి పేర్లు రాలేదని దీంతో తిరిగి ఇంటింటి సర్వే నిర్వహించాలని కోరుతు గ్రామసభను కొద్ది సేపు అడ్డుకున్నారు. అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక అవస్థలు పడ్డారు. మొత్తంమీద మంగళవారం జరిగిన గ్రామసభలు రసాభాసాగా మారాయి.

# అత్యాశకుపోయి మోసపోకండి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీయాత్రలకు పంపుతామని వివిధ రకాల ఆఫర్లు పెట్టి ప్రజాల నుంచి సభ్యత్వం స్వికరించి మరికొందరిని సభ్యుల చేర్పిస్తే అధికమొత్తంలో నగదు తిరిగి వస్తాయని నమ్మించి మభ్యపెట్టె కొత్తకొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాని సైబర్ క్రైం డిసిపి సిహెచ్ ఆర్ వి ఫణింధర్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తు ఫోన్‌కాల్స్, మెసెజ్‌లు, వాట్సప్, ఫైస్‌బుక్ తదితర మాద్యమాల ద్వారా వచ్చే సందేశాలు, లింక్‌లను నమ్మవద్దని తెలిపారు. మోసపూరిత మాటాలు, మెసెజ్ లు నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని అవి సైబర్ కేటుగాళ్ల పనిగా గుర్తించాలన్నారు. మోసపోయామని గుర్తిస్తే అలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైం పోలీసులకు, 1930 నెంబర్‌కు, సైబర్ క్రైం జిఓవిటి.ఇన్ వెబ్‌సైట్ కు కాని సమీప పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

# సజావుగా సాగిన గ్రామసభలు



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలంలో మొదటిరోజు గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 31 పంచాయతీలకు గాను మొదటి రోజు 12 పంచాయతీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రతి పంచాయతీకి అధికారుల బృందం ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలు మొదటి రోజు కావడంతో ప్రజలు కొంత గందరగోళానికి గురయ్యారు. గ్రామసభల్లో అధికారులు అర్హులైనటువంటి రేషన్‌కార్డు లబ్దిదారులు, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల పేర్లను ప్రజలకు తెలిపారు. అర్హులైనటువంటి జాబితాలో పేర్లు రానటువంటి వారు మరల దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చలపతిరావు, తహశీల్దార్ ఏఆర్‌కెవి.ప్రసాద్, ఎంపివో శ్రీనివాసరావు, ఏవో రాకేష్, ఏఈవోలు నవ్య, లత, పవన్, పంచాయతీ సెక్రటరీలు, ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ దండోరా విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మాదిగ యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి రాజు. సత్తుపల్లిలో మాదిగ యువ బృందం సమావేశం సింగిపోగు రాము అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో రాజు మాట్లాడుతూ మాదిగ ప్రజలు, విద్యావంతులు, యువత ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ నడిబొడ్డు మీద మన జాతి సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోట రాజ్ కుమార్, వలపల మల్లేష్, గౌడవెల్లి వేణుగోపాల్, దడ్డ ప్రసన్నకుమార్, డొక్కా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు...సమస్యలుంటే తెలపండి



**ప్రజాపక్షం/చింతకాని :** చిన్నారులు .. మీకేమైనా సమస్యలుంటే తెలపాలంటూ సీపీఐ చింతకాని మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు చిన్నారులతో మమేకమయ్యారు. మంగళవారం నేరడ ప్రాధమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. అన్నం,కూరలు మంచిగా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, మట్టా కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసికి రూ. 20.73 కోట్ల ఆదాయం





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఖమ్మం రీజియన్ పరిదిలో రూ. 20.73 కోట్ల ఆదాయం లభించిందని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ మంగళవారం తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల తొమ్మిది నుంచి 20వ తేదీ వరకు హైదరాబాద్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మంజిల్లా నుండి హైదరాబాద్‌కు అదనంగా 1277 బస్సులను నడపడం జరిగిందన్నారు. పండుగ సందర్భంగా 20.80 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారని అందులో 15.97 లక్షల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణించారన్నారు. మొత్తం 30.96 లక్షలు కిలో మీటర్లు తిరగడం వల్ల రూ.20.73 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. ఖమ్మం డిపోకు రూ. 4.86 కోట్లు, మధిర డిపోకు రూ.2.29 కోట్లు, సత్తుపల్లి డిపోకు రూ.3.73 కోట్లు, భద్రాచలం డిపోకు రూ.3.99 కోట్లు, కొత్తగూడెం డిపోకు రూ.2.22 కోట్లు, మణుగూరు డిపోకు రూ. 3.02 కోట్లు, ఇల్లందు డిపోకు రూ.60 లక్షలు ఆదాయం సమకూరిందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల తొమ్మిదిన ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని అన్ని డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పండుగకు ప్రత్యేక బస్సులను నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేసి విజయవంతమైనట్లు ఆయన తెలిపారు. సహకరించిన ప్రయాణికులకు, నిరంతరం విధులు నిర్వహించిన ఆర్టిసి అధికారులు, ఉద్యోగులు, డ్రైవర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# టిజీవోస్ నేతలను కలిసిన నూతన కమిటీ





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : టిఎన్‌జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ టిజీవోస్ రాష్ట్ర నేతలను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో టిజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు, టిజెఏసి జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావును టిఎన్‌జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఏలూరి శ్రీనివాసరావుతో పాటు కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్యామ్ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఖమ్మంజిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకుని జేఏసి పునర్నిర్మాణంలో నూతన కమిటీ కృషి చేయాలని ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా టిఎన్‌జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టిజెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, కార్యదర్శి ఎస్ఎం హుస్సేనియి ముజీబ్ లను నూతనంగా ఎన్నికైన కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ సంఘ కేంద్ర కోశాధికారి రామినేని శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టిఎన్‌జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్, ఇరిగేషన్ ఫోరం రాష్ట్ర కోశాధికారి పునపాటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జెడ్ఎస్ జైపాల్, విజయ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు యర్రా రమేష్, దేవత్ కరణ్‌సింగ్, ఎస్. లలితకుమారి, సహాయ కార్యదర్శులు భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధాకారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ కార్యదర్శి ఎర్రమళ్ల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అస్లాం, నెల్లూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# కల్లాల్లో ఉన్న మిర్చిని ఎత్తుకెళ్లిన దొంగలు



ప్రజాపక్షం/ తల్లాడ : కల్లాల్లో ఉంచిన మిర్చిని దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం తల్లాడలో చోటు చేసుకుంది. తల్లాడకు చెందిన రైతు, తల్లాడ మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి తల్లాడలోని కేతినేని థియేటర్ నుండి అన్నారుగూడెం వెళ్లే రహదారిలో రెండు ఎకరాలున్నర మిర్చిని సాగు చేశారు. ఈనేపథ్యంలో పంటచేతికి రావడంతో ఆదివారం కూలీలతో మిర్చిని కోసి చేను పక్కన కల్లాల్లో ఆరబోశారు. దీంతో ఆ రహదారిలో వెళ్లే దొంగలు రాత్రి వేళలో సుమారు 5బస్తాల మిర్చిని ఎత్తుకెళ్లారు. కూలీలతో మిర్చి కోసి ఆరబోసి రాత్రి సమయంలో ఇంటికి వెళ్లిన సదరు రైతు శ్రీనివాస్‌రెడ్డి తెల్లవారుజామున వచ్చి చూసే సరికి ఐదు బస్తాలు మాయమయ్యాయి. సుమారు రెండు క్వింటాళ్ల మిర్చిని చోరీ చేశారు. కేతినేని థియేటర్ రోడ్డులో వాహనాల రాకపోకలు తక్కువ ఉండటంతో ఇదే అదునుగా భావించిన దొంగలు రాత్రివేళ వచ్చి మిర్చిని చోరీ చేశారు. దీంతో రైతు శ్రీనివాస్‌రెడ్డి తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**నిఘా పెంచుతాం : ఎస్సై కొండలరావు....**



మిర్చి చోరీకి గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, మండలంలో నిఘాను, పెట్రోలింగ్ పెంచుతామని ఎస్సై కొండలరావు పేర్కొన్నారు. ఆ పరిధిలో సిసి కెమెరాలు ఉంటే పరిశీలిస్తామన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కన్పిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

# రైతులను మోసానికి గురికానివ్వకండి

**-మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను అభినందించిన రైతు సంఘాల నేతలు**



ప్రజాపక్షం/ఖమ్మం : ఖమ్మం మార్కెట్‌లో రైతులను మోసానికి గురికాకుండా కాపాడాలని నూతన మార్కెట్ పాలక వర్గాన్ని రైతు సంఘాల నేతలు కోరారు. మంగళవారం పాలక వర్గం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన యరగర్ల హన్మంతరావు, తల్లాడ రమేష్‌లను కలిసి రైతు సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా ఉన్న ఖమ్మంలో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని పాలక వర్గం రైతు పక్షపాతిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎం జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ మీరాసాహెబ్, సిపిఐ నాయకులు యంగల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన్‌కు తెలుగు కీర్తి అవార్డు



ప్రజాపక్షం/ఖమ్మం : తెలుగు సాహిత్యానికి సంబంధించి వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభ కనబర్చిన వారికి శ్రీశ్రీ కళావేదిక, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రి అకాడమీ సంయుక్తంగా జాతీయ పురస్కారాలను అందజేసింది. ఈ పురస్కారాల్లో ఖమ్మంకు చెందిన అయితగాని జనార్ధన్ సాహిత్య ప్రతిభకు గాను తెలుగు కీర్తి అవార్డును అందజేశారు. తెలుగు సాహిత్యంలో యువ కవులకు , రచయితలకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, శ్రీశ్రీ కళావేదిక సిఈవో కె. ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి, ఈశ్వర్ భూషణ్, బోయపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎంసిఏ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాపక్షం/ఖమ్మం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా స్థాయి ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు వైఎంసిఏ బాధ్యులు బిజి క్లైమెంట్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా క్లైమెంట్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సుఖంగా, సంతోషంగా ఉండాలని ఆరోగ్యకరమైన నూతన సమాజ స్థాపనకు 194 సంవత్సరాల క్రితం జార్జ్ విలియం ఆలోచనతో వైఎంసిఏ ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. శరీరం, మనస్సు, ఆత్మలను సంరక్షించుకుంటూ సమకాలిన తారతమ్యాలను పారద్రోలేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మమత రోడ్డులోని హార్వెస్ట్ స్కూల్ ప్రాంగణంలో ఈనెల 25, 26 తేదీల్లో ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ. 12వేలు, తృతీయ బహుమతి ఏడువేలు, చతుర్థ బహుమతి ఐదువేలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ క్రీడా పోటీలను రిటైర్డ్ పిడి సిహెచ్ కాంతారావు నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 25న ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమవుతాయని క్రీడాకారులకు భోజన వసతి కల్పించడం జరిగిందని క్లైమెంట్ తెలిపారు.

# 25న టిడిసిఏ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ సెలక్షన్స్



ప్రజాపక్షం/ తల్లాడ : ఈ నెల 25న ఖమ్మంలోని సర్దార్ వల్లభాయిపటేల్ స్టేడియంలో అండర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ సెలక్షన్స్ జరుగుతున్నట్లు టిడిసిఏ జిల్లా స్టేట్ కోఆర్డినేటర్ మతిన్ తెలిపారు. మల్లారంలోని మైత్రి డెవలపర్స్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ఉత్తేజ పరచడానికి గ్రామంలోని మాణిక్యాలను వెలికి తీయాలని ఆలోచనతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు డేటాఫ్ బర్త్ లేదా ఆధార్‌కార్డుతో సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు ఉదయం 9గంటలకు హాజరుకావాలని సూచించారు. టిడిసిఏ తరుపున టి20 ఇన్విటేషన్ ట్రోఫర్ని ఆవిష్కరించగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైత్రి డెవలపర్స్ ఎండి శెట్టి శ్రీనివాస్, సీఐఒ భాస్కర్, మేనేజర్ శ్రీనివాస్, బి.ప్రసాద్, యు.శ్రీనివాసరావు, మురళీ, కె.నాగేశ్వరరావు, తిరుపతిరావు, ఎ.రామకృష్ణ, ఎం.ప్రవీణ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పుల్లమ్మకు నివాళి



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మురామేస్త్రీ దాసరి పుల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గోవిందు సురేష్, కొత్తపల్లి దానయ్య, దాసరి బూసి, యాకోబు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై రీ సర్వే చేసి అర్హులైన వారికి ఇవ్వాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరం వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభ లో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. అధికారులను నిలదీశారు. అర్హత కలిగిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారులతో రీ సర్వే చేసి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ముజుమ్మిలాఖాన్, స్పెషల్ ఆఫీసర్ యం.రాధ లకు వినతి పత్రాలను అందించారు. వెంటనే సర్వే మరోమారు ప్రారంభించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, బాగం మురళీ, గుగులోత్ చంటి, ఉపేందర్, రామారావు, శ్రీనివాసరావు, నవీన్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో రసాభాస

**-జాబితాలో అర్హులు లేరంటూ ఆందోళన**







**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నాలుగు పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు రఘునాథపాలెం మండలంలో రసాభసగా సాగాయి. ఈనెల 26 నుంచి ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల జారీ వంటి పథకాలను ప్రారంభించనున్నది. ఈ పథకాలకు సంబంధించి అర్హుల జాబితాను ప్రకటించేందుకు ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగా మంగళవారం రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి, దొనబండ, గణేశ్వరం, కెవి బంజర, కోయచలక, మంచుకొండ, మూలగూడెం, పుటానితండా, శివాయిగూడెం, పడమటి తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి నాలుగు పథకాలకు సంబంధించి అర్హుల జాబితాను ప్రదర్శించడంతో పాటు సభలో చదివి వినిపించారు. పలు గ్రామాల్లో అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు మంజూరు చేశారంటూ లబ్దిదారులు ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారినే అర్హులుగా ఎంపిక చేశారని వాపోయారు. మంచుకొండ గ్రామ సభ కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి అర్హుల ఎంపిక సక్రమంగా జరగలేదంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. సభలో కాంగ్రెస్ నాయకులు కూర్చోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామసభల వద్ద నాలుగు పథకాలకు సంబంధించి హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. మంచుకొండ గ్రామసభలో డిప్యూటీ సిఈవో నాగపద్మజ పాల్గొన్నారు. సిపి సునీల్ దత్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. గణేశ్వరం గ్రామసభలో డిఆర్‌డివో సన్యాసయ్య, చింతగుర్తి గ్రామసభలో అడిషనల్ డిఆర్‌డివో శిరీష పాల్గొన్నారు. చింతగుర్తి, గణేశ్వరం గ్రామసభలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఏఎంసి డైరెక్టర్ తమ్మిని నాగేశ్వరరావు పాల్గొన్నారు. కెవి బంజరలో ఎంపిడివో అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామసభల్లో ప్రదర్శించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునన్నారు. అర్హుల జాబితాలో పేర్లు లేని వారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. గ్రామసభలతో పాటు మండల కార్యాలయాల్లో లబ్దిదారులు నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ గ్రామసభల్లో మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు గ్రామసభలకు విశేష స్పందన

**అర్హులకు ఇందిరమ్మ, ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**






**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజాపానలో భాగంగా నాలుగు పథకాల అమలుకు మొదలైన గ్రామసభలకు తొలి రోజు విశేష స్పందన లభించింది. గ్రామసభల వద్దకు ప్రజలు, రాజకీయ నాయకులు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మండలం మద్దుకూరులో జరిగిన సభలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, చర్ల, దుమ్ముగూడెంలో భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, పినపాక, ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ పాల్గొని ప్రజలతో మమేకమైన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. దళారులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈనెల 26 నుండి రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందుతుందని, ఏటా రూ.12వేలు ఇస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసాలో భాగంగా వ్యవసాయ భూమిలేని వారు ఉపాధిహామీ పథకంలో కనీసం 20 పనిదినాలు పనిచేస్తే అందుతుందని, ఇంది కూడా ఏడాదికి రూ.12వేలు అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తిస్తుందని, రేషన్ కార్డులు అందుతాయని ప్రజలు ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. జాబితాలో పేర్లులేని వారి నుండి కూడా కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తారని, పరిశీలించి పథకాలు అందిస్తారని చెప్పారు. గ్రామసభల్లో దరఖాస్తులు ఇవ్వని వారు ఈనెల 26వ తేది తర్వాత ఎప్పుడైన మండల కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. వలస ఆదివాసీల అభివృద్ధి కోసం విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఆదివాసీలు పోడు పేరుతో అడవులను నరకవద్దని, నరికే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.

# సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

**డిఎంహెచ్ఓ కళావతీ బాయి**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటలలో సాధారణ ప్రసవాల సంఖ్య ను మరింత పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బీ.కళావతీబాయి సూచించారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రసవాల సంఖ్యను పెంచేలా తల్లిదండ్రులకు అవగాహాన కల్పించాలని సూచించారు. రోగులకు మందుల కొరత లేకుండా 568 రకాల మందులను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం 100 రకాల మందులను స్టాక్ ఉంచినట్లు తెలిపారు. అందరికీ ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారి దుర్గ, బోదులబండ వైద్యాధికారి డాక్టర్ ఎస్.గీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ నియోజకవర్గం నుంచి ఒక సోలార్ విలేజ్ ఎంపిక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలోని నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామం ను సోలార్ విద్యుత్ ప్లాంట్ పైలట్ ప్రాజెక్ట్ కు ఎంపిక చేసినట్లు టీజీఎస్పీడీసీఎల్ ఎస్.ఈ. సురేందర్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెరువుమాధారం గ్రామ పరిధిని మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దునున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న 1500 సర్వీస్లకు, మరో 600 వ్యవసాయ సర్వీస్లకు ఉచితంగా సోలార్ విద్యుత్ ను అందించేందుకు ప్రణాళికలు తయారు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి గ్రామంలో 10 ప్రత్యేక బృందాలతో సర్వే చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీధర్, ఏడీఈ కోక్యానాయక్, ఏఈ కె.రామారావు, సోసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి..



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎవరు అపోహాలు పెట్టుకోవద్దని అర్హులైతే ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకపోయినా సంక్షేమ పథకాలు అందుతాయని దీనిపై ఎవరు గ్రామాలలో రాద్ధాంతం చేసి గొడవలు సృష్టించొద్దని ఖమ్మం ఆర్డీవో జి.నరసింహారావు, మండల స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26న మరో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు పథకాలు అమలు చేసేందుకు శ్రీకరం చుట్టిందని దీనిపై ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి వివరాలను మండల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు పకడ్బందీగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించారని ఆ వివరాలు ప్రకారం గ్రామాలలో ప్రతి ఇంటికి తిరుగుతూ సర్వే చేసి వివరాలు సేకరించారని ఆ వివరాల ప్రకారం జనవరి 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తారని ఆయన అన్నారు. మండల పరిధిలోని గ్రామసభలలో ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి.సీసీలు, అంగన్వాడి టీచర్లు, ఈవోఏలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు సహకరించారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి మనుగూరు ఏరియా ఆధ్వర్యంలో పివి కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించాలని జియం దుర్గం రామచందర్ పిలుపునిచ్చారు. మంగళ వారం స్థానిక భద్రాద్రి స్టేడియం జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వీక్షించే వారికి, ఈ కార్యక్రమంలో పాల్గొనాటానికి వచ్చే అన్ని ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలని, కుర్చోవటానికి కావలసిన వసతులు, త్రాగు నీరుకు ఇబ్బందులు కలగకుండా చూసుకొవాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటానికి కావసిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కొరారు. ఈ కార్యక్రమంలోఎస్ఓటూ జియంశ్యాంమ్‌సుందర్, జియం సివిల్ వెంకటేశ్వర్లు,సెక్యూరిటి అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలు



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలం స్టేజిపినపాక, పుణ్యపురం, కొష్టాల, గన్నవరం, స్నానాల లక్ష్మీ పురం, ఖానాపురం, అష్ణగుర్తి, దాచాపురం, గొల్లెనపాడు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామసభలో పేర్లు చదివి వినిపించారు. ఈ గ్రామసభలో సంక్షేమ పథకాలకు లబ్దిదారరుల లిస్ట్‌లో పేర్లు లేని వారు ఉంటే మరల అప్లై చేసుకునే విధంగా దరఖాస్తులను తీసుకున్నారు. స్టేజి పినపాక గ్రామంలో జరిగిన గ్రామసభలో డిఎల్‌పివో రాంబాబు పాల్గొని ప్రభుత్వ నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పుణ్యపురం గ్రామం గ్రామసభలో ఎంపివో జ్యోష్నా దేవి, అష్ణగుర్తి గ్రామంలో తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చిత్తారు హుస్సేన్‌కు నివాళి



**ప్రజాపక్షం/వైరాః** యాదవ సంఘం రాష్ట్ర నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ తండ్రి చిత్తారు హుస్సేన్ ఇటీవల మరణించారు. మంగళవారం వైరా టిఆర్ఎస్ నాయకులు ఖమ్మం వెళ్లి చిత్తారు హుస్సేన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిత్తారు సింహాద్రిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైరా బిఆర్ఎస్ నాయకులు గుజ్జర్లపూడి దేవరాజు, మోటపోతుల సురేష్, అప్పం సురేష్, తోటకూరి వీరబాబు యాదవ్ తదితరులు ఉన్నారు.